'ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్' ప్రారంభం

హుస్నాబాద్‌లో క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 7: మహిళలకు ఆర్థికస్వావలంభనకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించారు. క్యాంటిన్లను నిర్వహించే మహిళలకు ఎటువంటి వడ్డీ లేకుండా రుణాలను అందిచనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ రజితావెంకన్న, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

కోమటి చెరువులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, నిమజ్జనం చేస్తున్న ఉద్యోగులు

సిద్దిపేట, అక్టోబర్ 7 : సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు వద్ద మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు పాల్గొని ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం కోమటి చెరువులో నిమజ్జనం చేశారు.

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 7 : పట్టణం లో ఈనెల 10న జరిగే ఎల్లమ్మచెరువు కట్టపై బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న ఆధ్వర్యంలో సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఎల్లమ్మ చెరువుకట్టపై జరిగే బతుకమ్మ పండుగకు హాజరయ్యే మహిళల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు. అనంతరం ఆరపల్లి పల్లెచెరువు ప్రాంతాన్ని పరిశీలించి బతుకమ్మకు తగిన ఏర్పాట్లు చేయాలని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు పున్న లావణ్యసది, మ్యాదరబోయిన శ్రీనివాస్, వేణు, ఏఈ పృథ్వీరాజు, ఎన్వీరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న

ధూళిమిట్టలో..

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 7: ధూళిమిట్ట మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం ధూళిమిట్ట గ్రామంలోని చెరువు వద్ద తహసీల్దార్ మధుసూదన్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానంగా చెరువు కట్టపై డోజర్ సాయంతో శుభ్రపర్చినట్లు తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పద్య సాహిత్యం సమాజానికి అవసరం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 7 : పద్య సాహిత్యం సమాజానికి అవసరం అని అవధాని పద్య సారస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుసుల భానుప్రసాద్ అన్నారు. భానుప్రసాద్ రచించిన ట్రెండింగ్ పద్యాల పుస్తకాన్ని సోమవారం మహర్షి యోగా కేంద్రంలో కవులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు కృష్ణమోహన్, బాలసాహితీ వేత్త ఉండ్రాళ్ల రాజేశం,లక్ష్మయ్య,కాంతికృష్ణ, శ్రీనివాస్,అంజిరెడ్డి, శాంతకుమారి, రాములు,యాగగిరి, మహేందర్‌రెడ్డి, లక్ష్మి, నాగలత, చంద్రకాంత్, బాలచంద్రం, రంజిత్, విష్ణుమూర్తి, రాజు, అంజిరెడ్డి, రమణారెడ్డి, పరశురాములు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొమురవెల్లి, అక్టోబర్ 7 : సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు వరమని బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. మండలంలోని పోసాన్‌పల్లికి చెందిన గొంటె యాదగిరి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా, బాధితుడికి మంజూరైన రూ. 24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు. నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం పరశురాములు గైడ్, గొంటె రవి, మారగోని రాజు, వీరాట్ బాబు, తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మహేశ్

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

కొండపాక (కుకునూరుపల్లి), అక్టోబర్ 7 : పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యగవర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్ అన్నారు. సోమవారం కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో 1,2 శాఖల మహాసభ కిష్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నాయకులు ముడోజు కనకచారి, కనకయ్య, కొమురయ్య ప్రతాప్‌రెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కురుమ విద్యార్థులకు పురస్కారాలు అందజేత

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 7 : కురుమలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటాలని కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల రాములు పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం కురుమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి యేటా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిందం రాజమల్లయ్య, ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు రమేశ్ రాములు, లక్ష్మణ్, మల్లేశం, నర్సింహులు, తుల రాములు, వెంకటేశ్వర్లు, గోవిందరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

కొండపాక(కుకునూరుపల్లి) : మర్పడగ క్షేత్రంలో పూజలు చేస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావుకు కంకణం కడుతున్న అర్చకులు, చిత్రంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎప్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,

సిద్దిపేట పట్టణంలోని దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

అమ్మవారి అనుగ్రహంతో శుభం కలుగాలి

సిద్దిపేట,అక్టోబర్ 7: అమ్మవారి అనుగ్రహంతో ప్రజలకు శుభం కలుగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పొన్నాలలో శ్రీదుర్గామాత దేవాలయం,శ్రీ దుర్గమాత యూత్ అసోసియేషన్.శ్రీ యువ పితాజీ యూత్ అసోసియేషన్, శ్రీవాసవి త్రిశూల్ అసోసియేషన్, వాసవీ దుర్గా వైశ్యయూత్ అసోసియేషన్, మహిషాసుర మర్ధినిదేవి అమ్మవారు, శ్రీరామ దూత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, పార్వతీదేవి ఆలయం, ఫ్రెండ్స్ యూత్, శ్రీరామదూత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, శ్రీరాయ సేనా యూత్, వాసవి కాలనీ ప్యామిలీయూత్, కేబీఆర్ యూత్, మంగమ్మతోటఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవార్లను సందర్శించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరికీ మంచి కలుగాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆరిష్టాలు తొలిగిపోయి, శాంతి సౌభాగ్యం, కలుగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్పడగ క్షేత్రాన్ని సందర్శించిన హరీశ్ రావు

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 7 : కొండపాక మండలంలోని మర్పడగలో కొలువుదీరిన శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు క్షేత్ర నిర్వాహకుడు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో గంగపుత్ర సంఘ(భీష్మ యువజన సం ఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు అమ్మవారికి పసుపుతో అభిషే కం చేసి ప్ర త్యేక పూజలు చేశారు. కార్యక్రమంలోఎమ్మెల్సీ యా దవరెడ్డి, ఎప్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బైరెడ్డి రాధాకిషన్ రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి కొండపాక మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ రైతు బంధు సమితి రాష్ట్ర మాజీ సభ్యుడు దేవి రవీందర్, మండల మాజీ కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, అక్టోబర్ 7 : గజ్వేల్ పట్టణంలోని ఆరెకటికే సూర్యవంశ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును ఆరెకటిక సూర్యవంశ సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కళ్యాణ్, కరుణాకర్, నర్సింహ్మారావు ఉన్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్ పట్టణంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

చేర్యాల కనకదుర్గమాత ఆలయంలో సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

కోహెడ : బస్వాపూర్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో పూజలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా వెలిసిన మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సోమవారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలు చోట్ల భక్తులకు అన్నదానం చేశారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్ 7

కొండపాక(కుకునూరుపల్లి) : శాకంబరీ రూపంలో కొలువుదీరిన మర్పడగ విజయదుర్గామాత

కొండపాక(కుకునూరుపల్లి) : తిమ్మారెడ్డిపల్లిలో మహాచండీ దేవి అవతరంలో ఉన్న దుర్గామాత వద్ద భక్తుల పూజలు

వీధి లైట్లను వెంటనే ఏర్పాటు చేయాలి

కొమురవెల్లి, అక్టోబర్ 7 : మండలంలోని మర్రిముచ్చాలలో వెంటనే వీధి లైట్లను ఏర్పాటు చేయాలని సోమవారం పంచాయతీ కార్యదర్శి రాజమణికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 నెలలుగా గ్రామంలో వీధి లైట్లు లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన వచ్చినప్పటి నుంచి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ రావడం లేదని పేర్కొన్నారు. వీధి లైట్లు లేకపోవడంతో చీకటి పడిందంటే బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారని తెలిపారు. గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉందని బ్లీచింగ్ చేయాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు బోడిగం సురేందర్‌రెడ్డి, పాషికంటి బాలరాజు, రాంరెడ్డి, గూడ వెంకట్‌రెడ్డి, సుంచు మర్రయ్య, సుధాకర్, భిక్షపతి, నరేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి రాజమణికి వినతి ప్రతం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఆర్పీలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

సిద్దిపేట, అక్టోబర్ 7 : మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆర్పీలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఆమలు చేసి బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్పీలకు 19, 500 వేతనం ఇవ్వాలన్నారు. నూతన కమిటీ జిల్లా గౌరవ అధక్షుడిగా గోపాలస్వామి, అధ్యక్షురాలిగా కవితారాణి, ప్రధాన కార్యదర్శిగా సుభద్ర, కోశాధికారిగా పద్మ, ఉపాధ్యక్షురాలుగా లత, సభ్యులుగా శ్యామల, మమత, శ్రీలత, పద్మ, అనులను ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గోపాల స్వామి

ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చేర్యాల, అక్టోబర్ 7 : రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో పుస్తక నిక్షిప్త కేంద్రాల్లో బీడీసీలకు వేతనాలు వెంటనే చెల్లించాలని బీడీసీ రాష్ట్ర అధ్యక్షుడు పాకాల భిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీడీసీలకు ఐదేండ్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని కోరారు. తెలంగాణ గ్రంథాలయ పాలకుల అసోసియేషన్ నిర్వాహకులు తమ సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించుకునేందుకు ఈ నెల 9న హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రత్యేక సమావేశం ఉదయం 11గంటలకు ఏర్పాటు చేశామని బీడీసీలు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

బెజ్జంకి, అక్టోబర్ 7: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బొర్ర రాకేశ్ (20) యువకుడు మద్యం మత్తులో ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. రాకేశ్ పదో తరగతి వరకు చదివి, వృత్తి రీత్యా చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి తన గదిలోకి వెళ్లి వెంటిలేటర్‌కు చీరతో ఉరేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు రాకేశ్‌ను కిందికి దించి దవాఖానకు తరలించే ప్రయత్నంలోనే మృతి చెందినట్లు వివరించారు. సోమవారం మృతుడి తండ్రి రాజు తన కుమారుడు మద్యం మత్తులోనే ఉరివేసుకొని మృతిచెందాడని ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 7: ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు మూడువేల రూపాయల భృతిని కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి అమలు చేయడంలేదని ట్రస్మా (ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యబృందం) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదిగిరి శేఖర్‌రావు ఆరోపించారు. హుస్నాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, వారికి పది లక్షల బీమా సౌక ర్యం, హెల్త్‌కార్డులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ట్రస్మా హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాజేందర్, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, కోశాధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న ట్రస్మాసంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

సిద్దిపేట, అక్టోబర్ 7 : పట్టణ ప్రజలు ఇంటిపన్నును నీటి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో నేరుగా అధికారులతో కలిసి పన్ను వసూళ్లు చేశారు. ఈసందర్భంగా పత్తి మార్కెట్ యార్డ్‌కు సంబంధించి రూ.11,46,694,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రూ.1114 980, పశువుల మార్కెట్‌కు సంబంధించి రూ.11196 మెత్తం రూ.22,72,870 పన్నులను వసుళ్లు చేశారు. ఆర్వో శ్రీకాంత్, యూడీఆర్ఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెక్రటరీ వెంకటయ్యకు రసీదును అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

పేకాట స్థావరంపై దాడులు

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 7 : పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్‌దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. సిద్దిపేట పోలీసుల తెలిసిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శివాజీ నగర్ ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమచారంతో టాస్క్ ఫోర్స్, వన్ టౌన్ పోలీసులు రైడ్ చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకొని వారి వద్ద రూ. 2.97లక్షల నగదు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, అక్టోబర్ 7 : దుబ్బాక మండలం చీకోడు గ్రామ శివారులో సోమవారం రాత్రి పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. స్థావరంలో ఏడుగురిని పేకాట ఆడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.5,470 నగదు, 7 మొబైల్ ఫోన్లు, 6 బైక్‌లు స్వాధీనపరుచుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చేర్యాల, అక్టోబర్ 7 : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటాలే మార్గమని, స్వార్థబుద్ధితో తమ పార్టీకి కొందరు దూరమైనప్పటికీ వారి స్థానంలో కొత్తగా కార్యకర్తలు భారీగా చేరుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఎండీ ఎజాస్ అధ్యక్షతన గ్రామ మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ పాలస్తీనా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే భారత ప్రభుత్వం దాడులు ఆపేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎండీ ఎజాస్, గుండ్ర రవీందర్‌లను గ్రామంలో రెండు శాఖలకు కార్యదర్శులుగా, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కొంగరి చంద్రమౌజుందార్‌ను నియమించారు. నాయకులు శశిధర్, కొంగరి వెంకట్‌మావో, నాగరాజు, గొర్రె శ్రీనివాస్, ఎండీ కరీం, రేపాక కుమార్, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, పండుగ యాదగిరి పాల్గొన్నారు.

పరామర్శ..

నిమ్స్‌లో సత్తయ్యను పరామర్శిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, అక్టోబర్ 7 : అందె గ్రామానికి చెందిన సూకురి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చికిత్స పొందుతున్న సూ కురి సత్తయ్యను పరామర్శించారు. ఆయన వెంట ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా సభ్యుడు శంకర్ ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 7 : బాలికపై లైంగికదాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీసీ అజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురవన్నపేటలో మైనర్‌పై లైంగికదాడి దారణమైన ఘటన అని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ చట్టాన్ని తక్షణమే అమలు చేసి నిందితుడిని శిక్షించాలని కోరారు. సమావేశంలో శ్రీనివాస్‌యాదవ్, జ్యోతిబాబు, రమేశ్, సురేశ్, నరేశ్, గణేశ్, అనిల్ రావణ్, జితేందర్, పవన్ ఉన్నారు.

ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్..

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 7 : ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుస్నాబాద్‌లో సోమవారం స్వయం సేవకులు రూట్‌మార్చ్ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుల రూట్‌మార్చ్ స్థానిక సరస్వతీ శిశుమందిర్ నుంచి ప్రారంభమై వివిధ ప్రాంతాల గుండా సాగింది.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీగా ఏకానందం

చేర్యాల, అక్టోబర్ 7 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీగా మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందంను నియమించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉల్లెంగల ఏకానందాన్ని నియమిస్తూ ఇటీవల నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏకానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు లభించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

కడవేర్గులో జిల్లా స్థాయి టోర్నీ ప్రారంభం

టోర్నీ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ

చేర్యాల, అక్టోబర్ 7 : మండలంలోని కడవేర్గు గ్రామంలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సోమవారం చేర్యాల సీఐ ఎల్.శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సిద్దిపేట, జనగామ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చూపించి బహుమతులు సాధించాలన్నారు. ఆటల పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని వాటిని తీవ్రంగా తీసుకోవద్దని ఓటమి చెందిన జట్టు మరో టోర్నీలో ఇక్కడ జరిగిన పొరపాట్లను గుర్తించి విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడల్లో ప్రతిభ చూపించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఆర్గనైజర్స్ ఆరుట్ల వినీత్, తాడెం రమేశ్, దొంగ లింగారెడ్డి, నీరటి విజయ్, గదరాజు నరేశ్, ఎస్డీ నౌషాద్, గదరాజు సురేందర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that Sri Bandla Chandra Shekar, S/o. Ramulu, R/o. H.No. 3-52, Pallepahad Village of Thoguta Mandal, Siddipet District has approached my client i.e., State Bank of India, Branch: Gajwel for sanction and release of loan and offered his property i.e., Plot bearing No. 23 admeasuring 160 Sq.yards in Sy.No. 336/A, 336/AA1, 336/A2, 336/AA2, 336/A3 and 336/AA3, situated at Gajwel Town and Mandal, Siddipet District, cover under Registered Sale Deed No. 147371/2019 of SRO Gajwel and Link Document Nos. 8605/2016, 8372/2016, 2168/2014 and 2121/2013 and further informed that Link Documents